
# చట్టం 'నిర్జీవం'..

## అధికారుల అండతోనే అక్రమ సామ్రాజ్యం?

- **ఎన్ హెచ్ ఎ ఐ నిబంధనలు భస్మీపటలం, ఎన్ ఓ సి లేని కట్టడం వెనుక ఉన్న ఆ 'అదృశ్య శక్తి' ఎవరు?**
- **డ్రైనేజీకి మరణశాసనం,5 అడుగుల ఖాళీ ఏది? డ్రైనేజీలపైనే కుదురుగా 18 షట్టర్లు**
- **కమిషనర్ గారూ.. చరవాణిలో 'ఆపుతాం' అన్నారు.. కానీ అక్కడ నిర్మాణం పూర్తయింది**
- **అధికారుల ఉదాసీనత అక్రమార్కులకు వరప్రసాదం**
- **కుమ్మక్కయ్యారా?లేక బెదిరిపోయారా? అధికారుల మౌనం వెనుక అసలు రహస్యమేమిటి?**
- **మతపరమైన ముసుగులో వ్యాపార రాజకీయం,భక్తుల పార్కింగ్ స్థలం మాయం**
- **ఇక జిల్లా కలెక్టర్ కదలాల్సిందే.. అశ్వారావుపేట అభివృద్ధికి పట్టిన గ్రహణం వేడాల్సిందే**











నవతరం ప్రతినిధి: ఖమ్మం భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలోని రింగురోడ్డు సెంటర్లో నిబంధనల ఉల్లంఘన పరాకాష్టకు చేరింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలను, మున్సిపల్ చట్టాలను తుంగలో తొక్కుతూ రోజుల వ్యవధిలోనే18 షట్టర్ల భారీ నిర్మాణం వెలిసింది. అధికారులు "చూస్తున్నాం.. చేస్తున్నాం" అని కాలయాపన చేస్తుండగానే, అక్కడ అక్రమ కట్టడం పూర్తయిపోవడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

చట్టం చుట్టం.. నిబంధనలు గాలికి

నేషనల్ హైవేస్ యాక్ట్-2002 మరియు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ నిబంధనల ప్రకారం, జాతీయ రహదారి పక్కన ఏ నిర్మాణం చేపట్టాలన్నా ఎన్ హెచ్ ఎ ఐ నుండి తప్పనిసరిగా 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' ఉండాలి. కానీ, ఈ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని స్వయంగా అధికారులే ఒప్పుకుంటున్నారు. మున్సిపల్ చట్టాల ప్రకారం బహిరంగ డ్రైనేజీ నుండి కనీసం 5 నుండి 6 అడుగుల దూరం వదిలిపెట్టి నిర్మాణం చేపట్టాలి. కానీ ఇక్కడ ఏకంగా డ్రైనేజీ కాల్వలనే కప్పేస్తూ, వాటిపైనే పిల్లర్లు వేసి స్లాబ్ పోయడం అరాచకానికి పరాకాష్ట.చరవాణిలో ఒకటి.. క్షేత్రస్థాయిలో ఇంకొకటి ఈ విషయంపై 'నవతరం' ప్రతినిధి మున్సిపల్ కమిషనర్‌ను వివరణ కోరగా,తాము ఎటువంటి పర్మిషన్లు ఇవ్వలేదని, నిర్మాణాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్నామని చరవాణి ద్వారా సమాధానం ఇచ్చారు. కానీ, కమిషనర్ మాటలకు, క్షేత్రస్థాయి పనులకు అస్సలు పొంతన లేదు. "ఆపుతున్నాం" అని అధికారులు చెబుతున్న కాలంలోనే అక్కడ ఏకంగా 18 షట్టర్ల నిర్మాణం నిరాటంకంగా జరిగి పూర్తి కావడం చూస్తుంటే, అధికారులు అక్రమార్కులకు సహకరిస్తున్నారా? లేక వారి ఒత్తిళ్లకు లొంగిపోయారా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఇట్టి విషయాలపై పట్టించుకోకపోవడానికి గల కారణాలు ఏమై ఉండవచ్చు.రోడ్డు మలుపుల వద్ద, జాతీయ రహదారిని ఆనుకుని ఇలాంటి అడ్డగోలు నిర్మాణాలు ఉండటం వల్ల వాహనదారుల దృష్టి మళ్లి భవిష్యత్తులో భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. డ్రైనేజీని కప్పేయడం వల్ల వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోయి పట్టణం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. కేవలం ఓట్ల రాజకీయం కోసం, కొందరు వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజల భద్రతను తాకట్టు పెట్టడం ఎంతవరకు సమంజసమని పేట ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేవని చెబుతున్న అధికారులు, 18 షట్టర్లు పూర్తయ్యే వరకు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సాబ్ మరియు



నేషనల్ హైవే అథారిటీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపించాలి. చట్టాన్ని ఉల్లంఘించి, డ్రైనేజీలను కబ్జా చేసి నిర్మించిన ఆ కట్టడాలను వెంటనే తొలగించాలి. బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.లేనిపక్షంలో అశ్వారావుపేట ప్రజల పక్షాన 'నవతరం' పోరాటాన్ని ఉధృతం చేస్తుంది.

నిర్లక్ష్యం వెనుక రాజకీయం.. శిక్ష అనుభవించేది సామాన్యుడు.ఇకనైనా మేల్కొంటారా?

# దేవాలయ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వివేక్

కుత్బుల్లాపూర్, నవతరం: 129 - సూరారం డివిజన్ నెహ్రూ నగర్ లోని పురాతన శ్రీ నాగదోని పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా నిర్వహించిన భూమి పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పోచమ్మ తల్లి దయతో దేవాలయ పునరనిర్మాణం పనులు త్వరతగతిన పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు ఎన్. గండయ్య, ప్రభుదాస్, కె. నారాయణ, నర్సింహా, మొండి సాయి, ఎండి.అన్వర్, చందు, బి. నర్సింహా, ఎం.సురేష్, రమేష్, రాజు ముదిరాజ్, రాజు, బి. నరేష్, బి. సాయి, కె.నాగ భూషణం, క్రిష్ణ, నాయకులు సాజిద్, ప్రశాంత్, సత్యనారాయణ, అఖీల్ తదితరులు పాల్గొన్నారు.







# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన" లిటిల్ స్టార్స్ హై స్కూల్"

**విద్యార్థులను అభినందించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





కుత్బుల్లాపూర్, నవతరం: 130- సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ కు చెందిన లిటిల్ స్టార్స్ హై స్కూల్ విద్యార్థులు సుమారు 30 మంది ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయ వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలవగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ ఒసామా హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు స్వప్న గౌడ్, టీచర్లు సుకన్య, సూర్య, బిఆర్ఎస్ నాయకులు నదీమ్ రాయ్, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యమే మహాబలం

- **కాలనీ అభివృద్ధిలో అందరూ ఐకమత్యంతో ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం**
- **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





కుత్బుల్లాపూర్, నవతరం: 125 - గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఐకమత్యమే మహాబలమని, కాలనీ అభివృద్ధిలో అందరూ ఐకమత్యంతో ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో ఇప్పటికే లెనిన్ నగర్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు పి. రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్. సాయిలు, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, తారా సింగ్, బోయిని మహేష్,

శివ నాయక్, శ్రావణ్, కాలనీ వాసులు జీవి శ్రీనివాస్ యాదవ్, సాంబరాజు, ప్రవీణ్ చారి, శివ నాయక్, భాస్కర్, తౌర్యా నాయక్, సీహెచ్. ప్రసాద్, ఉప్పల రవి, రవీందర్ రెడ్డి, ప్రసాద్, రాధాకృష్ణ, ఆదినారాయణ, గోపి, శ్రీనివాస్ యాదవ్, సత్యం, సాయి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, మహిళా సభ్యులు, దుర్గ, పద్మ, రత్న, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కెఎం గౌరీష్, మేడ్చల్ జిల్లా ఫిషరీష్ చైర్మన్ మన్నే రాజు.

- (నవతరం, కుత్బుల్లాపూర్)

